GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 22-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు





**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:**

పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్టలతో ఉపవాసాలు ఆచరించిన ముస్లిం సోదరులను అభినందించారు. ఈద్గా వద్ద అలయ్ బలాయ్ చేసుకుంటూ పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు ఫలించి సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా సమస్త ప్రజలకు హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# గతంలో పేపర్ ప్రకటనలకే బడ్జెట్లు... బడ్జెట్ కేటాయింపులో రజకులకు మొండిచెయ్యి

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- వెయ్యిలలో పెండింగ్ విద్యుత్ బిల్లులు... అయ్యో మయంలో వృత్తిదారులు
- 2018 , 2019 ,2025 బడ్జెట్లు పేపర్ ప్రకటనలకే పరిమితం
- ముఖ్యమంత్రి రజకులకు ఇచ్చిన ఎస్సీ హామీని నెరవేర్చాలి

3లో

# వావిల్లపల్లి లో మామిడి తోటకు నిప్పంటించిన ఆగంతుకులు భారీగా నష్టం



**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి 21(క్రైమ్ మిర్రర్):** మండలం వావిల్లపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీరాముల మైసయ్య మామిడి తోటను మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని ఆగంతుకులు తగలబెట్టిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో తోటలోని అనేక మామిడి చెట్లు దగ్ధమై రైతుకు భారీ నష్టం వాటిల్లింది. సంవత్సరాల కష్టంతో పెంచుకున్న తోట ఒక్కసారిగా కాలిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు విలపించాడు.

# ఘనంగా రంజాన్ ప్రార్థన వేడుకలు



**అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్.**

**ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్. మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు**

**కోదాడ మార్చి 21 క్రైమ్ మిర్రర్:** కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ పట్టణం లోని సాలార్జంగ్ పేట ఈద్గా లో రంజాన్ పర్వ దినం ప్రార్థనల అనంతరం మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ముస్లిం లకు ఈద్ ముబారక్ తెలిపి మాట్లాడారు. పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని మానవకోటికి ఇది మార్గదర్శకం అన్నారు. అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్ అన్నారు. ముస్లింల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో కృషి చేస్తామన్నారు. ఈద్గా, షాది ఖానా లకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నిధులు మంజూరు చేశారన్నారు. ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్ తెలిపారు. కాగా పాలక వర్గం పక్షాన ముస్లిం ఈద్గా ప్రార్థనలకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లపట్ల ముస్లింలు ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, వైస్ ఛైర్మన్ మల్లీశ్వరి,కమిషనర్ రమాదేవి, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బాగ్దాద్, బాజాన్, అజీమ్, మధర్, సాహెబ్, ఫయాజ్, మునిసిపల్ పలు వార్డుల కౌన్సిలర్ లు,పాల్గొన్నారు.



# అంకెల గారడీ..బడ్జెట్ తో ప్రజలకు ఒరిగేది శూన్యం



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ప్రజలను మోసం చేసేదిగా ఉందని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ విమర్శించారు. బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేది శూన్యమని పేర్కొన్నారు. మహిళలు, పేద ప్రజలను, నిరుద్యోగులను వంచించిన బడ్జెట్ అని ఆరోపించారు. ఆరు గ్యారంటీలకు మంగళం పాడిన బడ్జెట్ అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్కీమ్‌లకు సరైన కేటాయింపులు లేవని, అవినీతి అవకాశాలు ఉన్న ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయించారని వెల్లడించారు. గత సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఈ ప్రభుత్వం అందుకోలేక పూర్తిగా విఫలమైందని ఇప్పటికే స్పష్టమైందని అన్నారు. అయినా కూడా మళ్లీ అదే విధంగా అంకెల మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. కోటి 58 లక్షల మహిళలకు ఇస్తానన్న రూ. 2,500 చేయూత పథకం ప్రస్తావనే లేదు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంపు కేటాయింపులు లేవు. వికలాంగులకు రూ. 6 వేలకు పెంపు కేటాయింపులు లేవు. తులం బంగారం హామీ పూర్తిగా మర్చిపోయారు. జాబ్ క్యాలెండర్‌ను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. రైతు భరోసా పేరుతో హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు మూడు పంటలకు ఎగ్గొట్టారని, ఆచరణకు సాధ్యం కానీ రాజీవ్ యువవికాసానికి మాత్రం బడ్జెట్ లో ప్రతి సారి కేటాయింపులు చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి భూములపై ఉన్న ప్రేమ, ప్రజలకు ఇచ్చిన హామీలపై లేదని తెలిపారు.



# రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి!

- **పార్టీ మైనార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పిన భూపాల్ రెడ్డి**
- **భూపాల్ రెడ్డిని సన్మానించిన ముస్లీం నాయకులు**

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ:** నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నేతల ఇళ్లకు వెళ్లి ఈద్ ముబారక్ చెప్పారు. ముస్లీంలు అత్యంత పవిత్రంగా భావించే ఈ పర్వదినం అందరికీ శుభం చేకూర్చాలని ఆకాంక్షించారు. ముందురోజు ఉగాది, మరుసటి రోజు రంజాన్ రావడం మతసామరస్యానికి ప్రతీకగా భూపాల్ రెడ్డి అభివర్ణించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భూపాల్ రెడ్డి.. ముస్లీంలు అంతా భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ సందర్భంగా పార్టీ మైనార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముస్లీం కుటుంబాలు భూపాల్ రెడ్డిని శాలువాలు, బొకేలతో సన్మానించారు. పాయసాలు అందించారు. పండుగ సందర్భంగా తమ ఇంటికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అటు ఈ వేడుల్లో కంచర్ల భూపాల్ రెడ్డితో పాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్ టౌన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు మారగోని గణేష్, బాణావత్ దీప్లా నాయక్, ప్రవీణ్ రెడ్డి, పెరికే యాదయ్య, పేర్ల అశోక్, గోపగోని రాజశేఖర్ గౌడ్, రత్నగిరి శ్రీనివాస్, పెరిక కరణ్ జయరాజ్, కందుల లక్ష్మయ్య, మాతంగి అమర్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ ( ఈదుల్ ఫితర్ ) శుభాకాంక్షలు తెలిపిన: దైద రవీందర్

**కేతేపల్లి క్రైమ్ మిర్రర్:** కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామం లో ముస్లీం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) సందర్భంగా కొర్లపాడులోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపి అల్లా అందరిని సుఖసంతోషా లతో ఉంచాలని ఆకాంక్షించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు యం డి యూసుఫ్ జానీబ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గార్లపాటి రవీందర్ రెడ్డి,కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యా అంజయ్య యాదవ్, చిలుకూరు అంజయ్య, నాదం,జానీ, సుదర్శన్, నరేష్, కళ్యాణ్, రాజశేఖర్, గిరి, సాయి, మహేష్, సతీష్, నాగరాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు



# సమైక్యతా సౌరభం.. రంజాన్ సంబరం!

- ముస్లిం సోదరులతో తుంబూరు దయాకర్ రెడ్డి ఆత్మీయ ఆలింగనం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** భారతీయ జీవన స్రవంతిలో అంతర్భాగమైన గంగా-జమునా తెహజీబ్‌కు నిలువుటద్దంగా, మత సామరస్యానికి మకుటాయమానంగా రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంతో పాటు ఏదులాపురం ప్రాంతంలో మిన్నంటాయి. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలపై భరోసా**

ఏదులాపురం మున్సిపాలిటీ మద్దులపల్లిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఇందిరమ్మ ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి. విద్యా, ఉపాధి రంగాల్లో ముస్లిం సోదరులకు అండగా ఉంటూ, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మంత్రి పొంగులేటి లక్ష్యం" అని భరోసా ఇచ్చారు.

**ఆత్మీయ ఆతిథ్యం**



పండుగ వేళ ఆత్మీయతను చాటుతూ మద్దులపల్లిలోని ఎస్.కె. జానీ నివాసానికి, ఖమ్మం నగరంలోని సీనియర్ నాయకులు ఎస్.కె. ఇమామ్ భాయ్ గృహానికి వెళ్లిన దయాకర్ రెడ్డి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ గొడ్డుగొర్ల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గతంలో పేపర్ ప్రకటనలకే బడ్జెట్లు... బడ్జెట్ కేటాయింపులో రజకులకు మొండిచెయ్యి ఉ గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- వెయ్యిలలో పెండింగ్ విద్యుత్ బిల్లులు... అయోమయంలో వృత్తిదారులు
- 2018, 2019, 2025 బడ్జెట్లు పేపర్ ప్రకటనలకే పరిమితం
- ముఖ్యమంత్రి రజకులకు ఇచ్చిన ఎస్సీ హామీని నెరవేర్చాలి

**హబ్సిగూడ, మార్చి 21(క్రైమ్ మిర్రర్):** రేవంత్ సర్కార్ చేతివృత్తిదారులకు 12500 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికి కులాల వారిగా రజకులకు బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ హబ్సిగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2018 ,2019 రెండు బడ్జెట్లో 450 కోట్లు ,2025 బడ్జెట్లో 100 కోట్లు కేటాయించినప్పటికి లబ్ధిదారులకు కాని పెండింగ్ విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు వృత్తిదాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయాన్ని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అనేక పర్యాయాలు కలిసినప్పటికీ బకాయిలు కేటాయించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన




వ్యక్తం చేశారు. కంప్యూటర్ యుగంలో ఊర్లలో ఇప్పటికి కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక కుటుంబాలు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నాయని, చాలిచాలని బడ్జెట్ తో అభివృద్ధి కాలేరని, రేవంత్ సర్కార్ వచ్చి 30 నెలలు కావస్తున్నా రజక అభివృద్ధి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2026 బడ్జెట్ సమావేశాల్లో రజక ఫెడరేషన్ కు వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్ ను నియమించి రజకుల అభివృద్ధిని కాంక్షించాలని ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 2016 డిసెంబర్ 26న ఇచ్చిన ఎస్సీ హామీని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నాం.


# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా

- కాంగ్రెస్ ప్రభుత్వ పథకానికి గ్రామస్థుల ప్రశంసలు..
- సర్పంచ్ భట్టు అనురాధ కిషన్ రెడ్డి..

**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల కలలు నిజమవుతున్నాయి. మాడ్గుల మండలం కోలుకులపల్లి గ్రామానికి చెందిన మట్ట చంద్రకళ శ్రీను దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తై, నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భట్టు అనురాధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గృహ యజమానులు మట్ట చంద్రకళ, శ్రీను దంపతులను శుభాకాంక్షలు తెలియజేసి, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులు సర్పంచ్ అనురాధ కిషన్ రెడ్డి దంపతులకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తోంది. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత గృహం కల్పించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అని పేర్కొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన గృహప్రవేశ వేడుకను ఆనందంగా జరుపుకున్నారు. లబ్ధిదారులు తమకు ఇల్లు కల్పించిన ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ పథకం మరింత మంది పేదలకు అందాలని ఆకాంక్షించారు. మొత్తంగా, ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల గృహసమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తూ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందన్నారు.



# ఖమ్మం నగరంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జడ్పీసెంటర్ లో ఆటో రెగ్జిన్ వర్క్ ప్రొప్రైటర్ యాసిన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా తుమ్మల యుగేందర్ మరియు డిసిసి కార్పొరేషన్ చైర్మన్ దీపక్ చౌదరి విచ్చేశారు ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జెడ్పీ సెంటర్ సందు ప్రతిరోజు రద్దీగా ఉంటుందని అక్కడ ప్రజలు బాగా దహంతో ఉంటారని ప్రజల దహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ డిసిసి సెక్రెటరీ ముక్రమ అలీ ఖాన్ , రాక్, జానీ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు...పోలీస్ కమిషనర్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ మండల కోండ్రిగానిబోడు తండా గ్రామపంచాయతీ పరిధిలో పెద్దిరెడ్డి చెరువు తండకు చెందిన వడ్త్యావత్ నంద్యా నాయక్ ఆకస్మికంగా మృతి చెందారు. రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జరుపుల దశరత్ నాయక్ శనివారం నంద్యా నాయక్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన రాధాకృష్ణ మెమోరియల్ చారిట్రబుల్ ట్రస్టు ద్వారా తక్షణ సాయంగా రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే కడ్తాల్ మండల ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ తండకు చెందిన సభావత్ లక్ష్మి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన రాధాకృష్ణ మెమోరియల్ చారిట్రబుల్ ట్రస్ట్ తరఫున రూ. 5వేలు అందజేశారు. ఎక్వాయిపల్లి యువ నాయకుడు మహేష్ యాదవ్ ఐదువేల రూపాయలు సభావత్ లక్ష్మి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ డైరెక్టర్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయక్ నాయకులు మల్లేష్ శ్రీశైలం గోపి బాలు మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ మండల కేంద్రంలో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

- ఈద్గాల వద్ద వందలాది మంది సామూహిక ప్రార్థనలు
- సోదర భావానికి ప్రతీకగా రంజాన్ : ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిన్నుభాయ్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగను మహాదేవపూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వందలాది మంది పాల్గొన్నారు. గత 30 రోజులుగా మండు వేసవిలో కఠోర ఉపవాస దీక్షలు విజయవంతగా పూర్తి చేసిన ముస్లింలు నెలవంకను చూసి సంబరాలు నిర్వహించారు నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పవిత్రమైన రంజాన్ పర్వదినాన పేదవారికి దానధర్మాలు చేస్తామని అలా చేయడంతో ఎన్నో జన్మల పుణ్యం దక్కుతుందని తెలిపారు. ఈ రంజాన్ రోజున తాము అన్ని మతాల లాగే ఇంట్లో రంజాన్ స్పెషల్ గా కీర్ను తయారు చేసుకొని తమకు తెలిసిన హిందూ సోదరులకు అదే విధంగా పరిచయం ఉన్న వారికి అంతా ఇచ్చి తమ బంధం బలపడే విధంగా ఉండేందుకు ఒక ప్రత్యేకగా ఈ రంజాన్ ను జరుపుకుంటామన్నారు.



# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలోని నిర్మల్ హృదయ్ పాఠశాల వద్ద నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ ప్రతులను దగ్నం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఆర్థిక మంత్రి ప్రసంగంలో భారీ హామీలు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదు. బడ్జెట్ ప్రసంగంలో "నాణ్యమైన విద్య" "అంతర్జాతీయ ప్రమాణాలు", "డిజిటల్ అభివృద్ధి" వంటి మాటలు పదే పదే వినిపించినా, అవి కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఆన్నారు వాస్తవానికి మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లలో లో విద్యారంగానికి కేటాయించిన వాటా 26,674 కోట్లు (8.22%) ఇది కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15% కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోంది. ప్రభుత్వం యూనివర్సిటీల అభివృద్ధిపై గొప్పలు చెప్పుకుంటున్నా, ఉస్మానియా, కాకతీయ వంటి విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రమైన స్థాయిలో ఉంది. గత బడ్జెట్లో ప్రకటించిన నిధులు కూడా విడుదల కాలేదు. నేడు మళ్ళీ అదే యూనివర్సిటీలను "అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం" అనడం విద్యార్థులను మోసం చేయడమేనని ఎస్.ఎఫ్.ఐ భావిస్తోంది. గతంలో కోఠి మహిళ యూనివర్శిటీకీ నిధులు కేటాయింపులు చేసిన ఖర్చు చేయలేదు. మళ్ళీ 400 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయింపు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన 1000 కోట్లు తప్ప కోత్త కేటాయింపు లేదు. మిగతా యూనివర్శిటీలు కూడా మెరుగైన వసతి, నూతన భవనాలు, లైబ్రరీ, అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు చేయలేదు. ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తోంది.

మండలానికి ఒక్క ఇంటర్నేషనల్ పాఠశాల అని ప్రకటించిన, కేవలం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అని అన్నారు తప్ప విద్యాకమిషన్ సిఫార్సు తగినట్లు బడ్జెట్ కేటాయింపులు లేవు. 5000 కోట్లు కేటాయింపు చేసి చేతులు దులుపుకొన్నారు. బడ్జెట్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు. ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉంటాయి. సుమారు రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని




ఎస్ఎఫ్ఐ విమర్శిస్తుంది. ఉపాధి అంశంలోనూ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ఆరోపించారు . బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో బాధ్యత తప్పించుకోవడం దారుణమని పేర్కొన్నారు . ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కానీ బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు. ఈ 100 కోట్లతో హాస్టల్స్ ఎలా బాగుపడతాయని. ప్రశ్నిస్తుంది . గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌళిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్.ఎఫ్.ఐ విమర్శించింది. వర్షం వస్తే కురిసే హాస్టల్ గదులు, తగిన ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల పరిస్థితి గురించి ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తానికి, బడ్జెట్ విద్యారంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి లేదు అన్నారు. అలాగే గతం కంటే మొత్తం బడ్జెట్ పెరిగినప్పుడు విద్య రంగానికి కూడా బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం 118 ఎసిటి(ఐటిటి )విద్యార్థులకు నెలకు 2000/- స్కాలర్ షిప్స్ సాయం,బాగానే ఉన్నా ఆచరణలో అమలు చేయాలని అన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30% నిధుల కేటాయింపులు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల తక్షణ చెల్లింపులు చేయాలి. ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణ నిధుల విడుదల చేసి, ఖాళీగా ఉన్న టీచర్, మరియు అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు , ఖమ్మం నగర అధ్యక్షులు త్రినాథ్ నగర కమిటీ సభ్యులు లోహిత్ కుమార్, అశోక్ నాయకులు చరణ్, సంజయ్, చరణ్, లోకేష్, ప్రణయ్, జంపన్న,నాగరాజు, విశాల్, సాయి, మంజునాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో అలరించినా భరతనాట్య ప్రదర్శనాలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో రెండు రోజులు శ్రీమతి అంజనా చౌదరి ఆధ్వర్యంలో సృజన ఉగాది సంబరాలు 2026 ఉత్సవాలను నిర్వహించారు. శనివారం శ్రీమతి డాక్టర్ శేషులత విశ్వనాధ్ సంగీత గాత్ర కచేరి అలరించింది. శ్రీమతి మాధవి లత శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మూషిక వాహన, గురు బ్రహ్మా, విన్నపాలు, గరుడ గమన, వీణ పుస్తక దారిని, నటేశ కౌతం, గణపతి స్తుతి మొదలైన అంశాలను శ్రీనిక, శ్రీ శరణ్య, అవంతి, సాయి స్నేహ, శ్రీనిత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నెలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు స్థానిక ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శు భాకాంక్షలు తెలుపుతున్నారు. తమ ఇళ్ల వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన సేమియా పాయసాన్ని చుట్టుపక్కల వారికి పంపిణీ చేస్తూ మతసామరస్యాన్ని చాటుకున్నారు. కుల,మత, ప్రాంతాలు, రాజకీయాలకతీతంగా మతసామరస్యం ఉట్టిపడేలా రంజాన్ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆనందంగా గడిపారు. రంజాన్ మాసం చివరి రోజు కావడంతో నేలకొండపల్లి, చెరువుమాదారం, బోదులబండ, కోరట్లగూడెం ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు వందలాదిమంది పాల్గొని నమాజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కొరట్లగూడెంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి వారితో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సహనంతో అపార విశ్వాసం, అత్యంత భక్తి శ్రద్దలతో నెలరోజులపాటుగా కఠోర ఉపవాస దీక్షలు చేయడం అల్లా పట్ల వారికున్న భక్తిశ్రద్ధలకు త్యాగాలకు ప్రత్యేక నిదర్శనమన్నారు. త్యాగాలకు చివరి అంకమైన ఈద్-ఉల్-ఫితర్ సర్వ మానవాళిలో సోదరభావం, సమానత్వం, సమైక్యత, దాతృత్వ స్ఫూర్తిని నింపుతుందని తెలిపారు. అనంతరం స్పోక్స్ పర్సన్ గా నియమితులైన నాగరాజును ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం, మహబూబ్ పాషా, సోహెల్, అజీద్, సైధు, రియాన్, పాషా, నాగుల్ పాషా, జానీ, షేక్ సలీం, రియాజ్, సైదా, బోదులు, అక్బర్, భాష, లాల్ పాష, సైద, నజీర్, ముస్లిం మైనార్టీ నాయకులు అహ్మద్, ఎస్కే సుభాన్, సదర్, ఎండి మహబూబ్ అలీ, పఠాన్ ఖాన్, షాకీర్, అహ్మద్, సోందుమియా, రసూల్, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు: పాల్గొన్న అట్టేపల్లి రామప్రభు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ను అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ అట్టేపల్లి రామప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక యువతతో కలిసి ఉత్సాహంగా గడుపుతూ, క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహం నింపుతూ, వారికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా రామప్రభు హామీ ఇచ్చారు.



# పేదలను, వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ

**భువనగిరి, మార్చి 21(క్రైమ్ మిర్రర్):** పేదలపైన, వ్యవసాయ కూలీల పైన అనేక భారాలను మోపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించినారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని గ్రామీణ ప్రాంత పేదలకు, వ్యవసాయ కూలీలకు కీలకంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి పేరు మార్చి, బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను, కూలీలను విస్మరించిందని తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొటేషన్ చెప్పి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అందుకు భిన్నంగా బడ్జెట్ ను ప్రతిపాదించారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి లాంటి కీలకమైన రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున కూత పెట్టారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఇండ్లకు, కొత్త ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ




బడ్జెట్లో చూపలేదని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకుంటామని హామీలు చెప్పిన ఈ ప్రభుత్వం కేవలము రూ. 6 కోట్లు కేటాయిస్తే భూమిలేని కుటుంబాలకు రూ.12 వేలు చొప్పున ఎన్నడూ ఇయ్య గలరని ప్రశ్నించారు. కౌలు రైతులను విస్మరించారని, భూ నిర్వాసితులను ఆదుకోవడం, పునరావాసం కల్పించడం, భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా ప్యాకేజ్ గురించి కనీసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలను రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలు, పేదలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి, కమిటి సభ్యులు అందెల జ్యోతి, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మెతుకు అంజయ్య, బొల్లెపల్లి కిషన్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో కోత పెట్టి దళితులకు తీరని అన్యాయం

- చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు ఊసే లేదుం
- బడ్జెట్‌లో దళిత సంక్షేమానికి భారీ కోతలు
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం
- బడ్జెట్ లో దళితులకు నిధులు పెంచాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ డిమాండ్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** దళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ ఎదురుగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం‘దళిత బంధు’ పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం‘అంబేద్కర్ ఓవర్సీస్‘ పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కెవిపిఎస్ టూ టౌన్ అధ్యక్షులు సుభాష్ పివాల్, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్, పగిడిపల్లి వెంకట్రావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.








# రంజాన్ వేడుకలో పాల్గొన్న

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం నిర్వహించారు. మత సామరస్యాన్ని పెంపొందించి ఐక్యతను చాటే పర్వదినం పవిత్ర రంజాన్ అని, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా ఆ అల్లాహ్ అనుగ్రహించాలని ఆకాంక్షించారు, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్ ఖురేషి, అబ్దుల్ ఖారీ, రహీం షరీఫ్, నయీమ్ షరీఫ్, 14వ వార్డు నెంబర్ హలీమా యూసుఫ్ ఖాన్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, లోకనాథం, అద్దు, మహ్మద్ అర్షద్, ఇమ్రాన్, సాదక్, ఎండి విక్రమ్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.,

# చిల్లర్గి గ్రామంలో ఘనంగా కుస్తీ పోటీలు

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని శనివారం కుస్తీ పోటీలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో భాగంగా నిర్వహించిన చివరి కుస్తీ ఆసక్తికరంగా సాగింది. పోటీదారులు ధైర్యం, నైపుణ్యంతో పోరాడగా, చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతకు రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. కుస్తీ పోటీలను తిలకించడానికి చుట్టు పక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధ మురళిధర్ గౌడ్, ఉప సర్పంచ్ సయ్యద్ హుస్సేన్, గ్రామ పెద్దలు శివయ్య, నాగనాథ్, సాయి నిఖిల్ గౌడ్, ముల్తాని, కుమ్మరి ఈశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గొంతు ఎండుతున్న గొడుకొండ్ల

తాగేందుకు గుక్కెడు నీరు లేక ప్రజల ఇబ్బందులు.

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం, గొడుకొండ్ల గ్రామంలో తాగునీటి ఎద్దడి పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో నీటి సరఫరా, నిలిచిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాక, స్థానిక ట్యాంకులు నిండక గ్రామస్తులు చుక్క నీటి కోసం, ఇబ్బందులు పడుతున్నారు. అరకొర ఎండలకే ప్రజల పరిస్థితి ఇలా ఉంటే, ఎండలు ముదిరితే గొంతు ఎండిపోవడమే అంటున్నారు ప్రజలు. గ్రామస్తులు నీటి గురించి అడిగితే, అధికారులు రిపేర్ ఉందనే సాకుతో, కాలం గడుపుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఏదో ఒక సాంకేతిక సమస్య ఉందంటూ, సరఫరాను నిలిపివేయడం పరిపాటిగా మారింది. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు, ఇప్పుడు ప్రజలు దాహంతో అలమటిస్తున్నా, కనీసం అటువైపు చూడటం లేదని




గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. తాగడానికి వంట వండుకోవడానికి కూడా, నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని, తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా డబ్బులు పెట్టి నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. ఇప్పటికైనా సాకులు చెప్పడం ఆపి, సమస్యను పరిష్కరించండని, గొడుకొండ్ల గ్రామ ప్రజల గొంతు ఎండకముందే తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. చింతపల్లి మండల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, గొడుకొండ్ల గ్రామంలో నీటి సరఫరాను పునరుద్ధరించాలని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులందరం కలిసి ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్.. ముస్లిం సోదరులకు ఎస్పీ పవార్ శుభాకాంక్షలు.

మునుగోడు రోడ్డు ప్రార్థన మందిరం ఈద్గాను సందర్శించి.. భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని, మునుగోడు రోడ్డు ప్రార్థన మందిరం ఈద్గాను, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేందుకు, పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో, శాంతి భద్రతలను కాపాడాలని ఆయన సూచించారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి




శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించి, రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు, ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# రామాలయంలో రంజాన్ శుభాకాంక్షలు అరుదైన దృశ్యం

- చిట్కుల్‌లో మత సామరస్యానికి అరుదైన ఉదాహరణ
- రామాలయ ప్రాంగణంలో రంజాన్ శుభాకాంక్షలు
- హిందూముస్లిం ఐక్యతకు నిదర్శనం
- గంగా-జమునా సంస్కృతిని చాటిన సంఘటన
- పండుగలతో పెరుగుతున్న సోదరభావం
- గ్రామస్థుల్లో ఆనందం నింపిన ఆత్మీయ కలయిక
- మానవత్వమే ముఖ్యం నీలం మధు పిలుపు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:** సంగారెడ్డి జిల్లా చిట్కుల్ గ్రామంలో మత సామరస్యం ప్రతిఫలించిన అరుదైన ఘటన చోటుచేసుకుంది. రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు రామాలయ ప్రాంగణానికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్కుల్‌లో జరుగుతున్న శ్రీ రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాల సమయంలో పూజల్లో నిమగ్నమైన నీలం మధును ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలవడం అందరినీ ఆకట్టుకుంది. హిందూ సంప్రదాయాల మధ్య ముస్లిం సోదరులు వచ్చి శుభాకాంక్షలు చెప్పడం గంగా–జమునా సంస్కృతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... కులం, మతం ఏదైనా మానవత్వమే ముఖ్యమని అన్నారు. పండుగలు మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పెంచే వేదికలుగా ఉండాలని, అందరూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. భక్తి మార్గాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, సమాజ అభివృద్ధికి ఐక్యత అవసరమని ఆయన పేర్కొన్నారు. దేవాలయ ప్రాంగణంలో



జరిగిన ఈ ఆత్మీయ కలయిక గ్రామస్తుల్లో ఆనందాన్ని నింపింది. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయే నీలం మధు తీరును స్థానికులు, ముస్లిం పెద్దలు ప్రశంసించారు. కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా సంగారెడ్డిలో కట్టుదిట్టమైన బందోబస్తు

రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:** సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జిల్లా అంతటా రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ... రంజాన్ సందర్భంగా ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ, జిల్లా ప్రజలు కుల మతాలకు అతీతంగా సుఖసంతోషాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తులో డియస్పీ సత్తయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము



నాయుడు, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఉప నిరీక్షకులు, క్విక్ రియాక్షన్ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి సీఎం సహాయ నిధి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:** హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ గ్రామానికి చెందిన సాయిమొల్ల అక్షిత్ అనారోగ్యానికి గురికావడంతో, ఆయన వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2,50,000 ఎల్‌ఓసిని శనివారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఈ ఆర్థిక సహాయం అందింది. నిరుపేదలు భారీ వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ప్రభుత్వం చేపడుతున్న ఈ సహాయ కార్యక్రమం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అక్షిత్ చికిత్స కోసం రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి, నాయకులు సేరి వెంకటేశం, బాలరాజ్, కొన్నాల వెంకటేశం, ఏమే హకీమ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ స్థలం స్వాధీనం

హద్దులు తొలిగించిన రెవిన్యూ సిబ్బంది.

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి ప్రభుత్వ స్థలం ను ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేయటంతో అధికార యంత్రాంగం కంచె ను తొలిగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం ను స్థానికుడు అక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయంలో గ్రామంలో వివాదం చోటు చేసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఘటన స్థలం వద్దకు -వెళ్లి కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు. కానీ వారు బాతరు చేయకపోవటంతో ఈ మేరకు స్థానిక సర్పంచ్ బోయిన వేణు. పంచాయతీ కార్యదర్శి హనుమంతులు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు. చేశాడు. కాగా ఇటీవల పలు మార్లు సర్వే నిర్వహించారు. శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి. వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్‌పంచాయతీ కార్యదర్శి హసుమంకులు స్థానిక తహశీల్దార్ ఫిర్యాదు చేశారు. కాగా ఇటీవల పలు మార్లు సర్వే



నిర్వహించారు. శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి. వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనావు లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. పంచనామా నిర్వహించిన అనంతరం ఆక్రమణ నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు పంచాయతీ -రెవిన్యూ సిబ్బంది తో ఆక్రమణదారులు వేసిన కంచె ను తొలిగించారు. ప్రభుత్వ స్థలం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడారు... ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ను సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి స్వయం సహాయక సంఘాల మేళా ప్రారంభ

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:** సంగారెడ్డి జిల్లా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో నాబార్డ్ సహకారంతో ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్వయం సహాయక సంఘాల మేళా గ్రామీణ భారత్ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, ప్రాజెక్టు అధికారి స్వాతి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి నిర్వాహకులు ఎం వి కృష్ణ తేజ, నిఖిల్ రెడ్డి జి, మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ మేళా ప్రధాన లక్ష్యం స్వయం సహాయక సంఘాల మహిళలకు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం. కొనుగోలుదారులతో నేరుగా పరిచయం ఏర్పరచడం, భారీ ఆర్డర్లను పొందే అవకాశాలు కల్పించడం, పట్టణ వినియోగదారుల అభిరుచులు మరియు అవసరాలను అర్థం చేసుకునే వేదికగా ఇది నిలుస్తోంది. ఈ గ్రామీణ భారత్ మహోత్సవం మార్చి ఇరవై ఒకటి మరియు ఇరవై రెండు తేదీలలో రెండు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులను సమర్థవంతంగా మార్కెట్ చేసుకునేలా ఈశ్వరాంబ మహిళా సొసైటీ సభ్యులు మార్గదర్శనం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సత్యవతి, ఎల్ఐజి కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పటాన్‌చెరులో ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 21:** పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్టలతో ఉపవాసాలు ఆచరించిన ముస్లిం సోదరులను అభినందించారు. ఈద్గా వద్ద అలయ్ బలాయ్ చేసుకుంటూ పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు ఫలించి



సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా సమస్త ప్రజలకు హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాంపూర్ (కలన్) గ్రామంలో ఘనంగా రంజన్ వేడుకలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో శనివారం రంజాన్ పండుగను పరిష్కరించుకొని గ్రామ ముస్లిం సోదరులు కొత్త వస్త్రాలను ధరించి,గ్రామంలోని ఈద్గా వద్దకు చేరుకొని సామూహిక నమాజ్ నిర్వహించారు.ముస్లిం మత పెద్దలు కురాన్ వ్యాఖ్యలను వినిపించారు.అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం పెద్దలు,ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ -2026 శిక్షణ తరగతులకు హాజరైన

**కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ మార్చ్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మంగళపల్లిలోని కేశవ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 శిక్షణ తరగతులకు కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ!! బీజేపీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ మరియు ప్రజాసేవ పట్ల అంకితభావంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులు కార్యకర్తలకు ఎంతో ముఖ్యమని,భవిష్యత్తులో పార్టీ విజయానికి ఇవి బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు.



ఈ శిక్షణ తరగతులకు కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ మరియు జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ సంబరాలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని శుక్రవారం ఈద్గా వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలతో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ శాంతి కోరుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో అల్లాను వేడుకున్నారు ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మజీద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు పాల్గొని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన

**చిట్యాల మండలం సర్పంచులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల సర్పంచుల ఫోరం తరపున అధ్యక్షులు కాటశీ వెంకటేశం ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విప్ హోదా రావడంతో అభినందనలు తెలియజేసిన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి మండల అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నేరేడు సర్పంచ్ మిర్యాల వెంకటేశం చిన్న కాపర్తిసర్పంచ్ ఆవుల సుందర్. సుంకనపల్లి సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య. బొంగన్ చెరువు సర్పంచ్ కట్ట ఆశయ . తాళ్లవెల్లంల సర్పంచ్ జోగు సురేష్. ఎలుకట్టే సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య. ఉరుమట్ల సర్పంచ్ సాగర్ల భాను శ్రీ బిక్షమయ్య. వట్టిమర్తి సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను .వనిపాకల సర్పంచ్ మహిపాల్ రెడ్డి మొదలగు నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా దురిశెట్టి యోగీశ్వరా చారి ( చిన్న ) జన్మ దిన వేడుకలు..




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ సభ్యులు న్యూ కాలనీ వాస్తవ్యులు దురిశెట్టి యోగేశ్వరా చారి ( చిన్న ) పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు చక్రపాణి,భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, మధుసూదన్ రెడ్డి, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, శ్యాంసుందర్ రెడ్డి, నరేష్, వెంకట్ లు దురిసెట్టి యోగేశ్వర చారి ( చిన్న )పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.

## ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ మార్చ్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రంజాన్ పండగ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మైనారిటీ సోదర,సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని చింతలకుంట ప్రాంతంలో ఎమ్మెల్యే పాత ముస్లిం మిత్రుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ప్రతిరోజు ప్రత్యేక దైవ ప్రార్థనలో ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కైసర్, నవీన్, మోబిన్, నజీర్, ఫయాజ్, సయ్యద్, సమీర్, షఫీ, సాయి వర్మ, మాసాన్, మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ఎస్సై టీవీఆర్ సూరి**



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని రాజుపేట గ్రామంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఇసాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఎస్సై సూరి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఖురాన్ అతి పవిత్రమైందని అలాంటి ఖురాన్ ఆవశ్యకతమైన సందర్భమే రంజాన్ అని అన్నారు. మతసామరస్యానికి నిదర్శనం రంజాన్ పండుగని, రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల చేపట్టిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ సుందర భావం ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ముస్లింలందరూ ఐక్యంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు అబ్దుల్ అక్బర్, కౌసర్, ఉమర్, హుస్సేన్, దావూద్, ఎస్డి బడా, మేరాజ్, బోలె, సర్వర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు.

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీ లోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని ఈ మాసంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ , మత సామరస్యానికి ప్రతీక అని ,క్రమశిక్షణ, దాతృత్వం, ధర్మనిబద్ధత, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు , వైస్ ఛైర్మన్ దశరథ జిల్లా నాయకులు మాజి సర్పంచ్ కోడి గిరిబాబు , కోడి వెంకన్న కౌన్సిలర్లు కటకం రమేశ్,వాసు, మల్లేష్, కమ్రుద్దీన్, కరెంటు షరీఫ్ ,యం.డి.నిరంజన్ అలీ (లైన్ఇన్ స్పెక్టర్), జావిద్, జిన్నా, లతీఫ్ పాష, షజ్జు పాష, ఎజాస్, ఖలీల్, రహీం బాబా, హైమద్, సాదక్, జన్ను , వహీద్, చాంద్ పాష, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

